




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

ఆదివారం 20 జులై 2025 - పేజీలు 8




# పెట్టుబడుల కోసం పోటీపడతాం...

- ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్ హౌస్ ఐసిఎఐ
- రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడి
- 2047నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్
- ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధిలో భాగస్వామ్యం వహించండి
- జనవరిలో అమరావతికి క్వాంటమ్ కంప్యూటర్
- ఐసిఏఐ స్ఫూర్తి మెగా కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్

... 3లో

## కోలాహలంగా నందివెలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జి పున:ప్రారంభం

- ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- అబ్దుల్ కలాం నందివెలుగు బ్రిడ్జిగా నామకరణం
- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసానితో కలిసి బ్రిడ్జి పున: ప్రారంభం
- చంద్రబాబు, పెమ్మసానికి ప్రత్యేకత కృతజ్ఞతలు చెప్పిన ఎమ్మెల్యే నసీర్
- 6-8 నెలల్లో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు-డెల్టా ప్రజల కల నెరవేరుస్తు న్నందుకు సంతోషంగా ఉందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. నగరంలోని నందివెలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జి పున: నిర్మాణ పనులను కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో కూటమి నేతలు, కార్యకర్తలు స్థానిక తూర్పు నియోజకవర్గ శాసనసనసభ్యుల వారి

మిగతా 2లో

## శుభం మహేశ్వరి ఓల్డ్ స్టోరేజ్ అగ్ని బాధితులకు నష్ట పరిహారం అందజేత

**చెక్కులు పంపిణీ చేసిన కేంద్రమంత్రి పెమ్మసాని**

**పసుపు రైతులకు ఇన్సూరెన్స్ కంపెనీ నష్టపరిహారం అందజేత**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** దుగ్గిరాలలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీ అగ్ని ప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులకు అందించే చెక్కులు కేవలం నష్ట పరిహారం కాదు , ఇది రైతుల జీవితాలతో ముడిపడిన న్యాయం. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన నష్టానికి, కూటమి ప్రభుత్వం తరపున ఈ రోజు పరిహారం అందించడం మాకెంత గానో గర్వకారణం." అని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశమందిరంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్,

మిగతా 3లో



## రజక కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**రూ.71.50 లక్షలతో రెండు అభివృద్ధి**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు 45వ డివిజన్ లో రజక కమ్యూనిటీ హాల్ కు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి శనివారం శంకుస్థాపన చేశారు. 50 లక్షలతో కొరిటపాడు మహాప్రస్థానం నుండి ముత్యాల రెడ్డి నగర్ మెయిన్ రోడ్ వరకు దెబ్బతిన్న రహదారి భాగానికి, RCC రిటైనింగ్ వాల్ మరియు CC రోడ్డు, అదేవిధంగా రూ. 21.50 లక్షలతో గౌతమి నగర్ 6వ లైన్‌లో రజక కాలనీ కమ్యూనిటీ హాల్ భవనం మొదటి అంతస్తు నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... రూ. 71.50 లక్షలతో రెండు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మిగతా 3లో

# పాత్రికేయుల సంక్షేమమే ఏపీయూడబ్ల్యూజే లక్ష్యం

– జిల్లా అధ్యక్షులు మీరా





**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్:** సమాజ శ్రేయస్సు కోసం సేవా భావంతో పనిచేసే పాత్రికేయు లకు మెరుగైన వైద్య సేవలు అందించటమే ఏపీయూడబ్ల్యూజే లక్ష్యం అని ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు షేక్ నాగుల్ మేరా అన్నారు. లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏపీయూ డబ్ల్యూజే ఆధ్వర్యంలో శనివారం ప్రత్తిపాడు నియోజకవర్గ ఏపీ యుడబ్ల్యూజే సర్వసభ్య సమావేశం స్థానిక హాఫ్ కళ్యాణ మండపంలో జరిగింది. నియోజకవర్గ అధ్యక్షులు జోగి ఆనందబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గుంటూరు లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ 52 మంది పాత్రికేయులకు అందించిన హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారు అందించిన ఈ హెల్త్ కార్డులు జర్నలిస్టులకు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. అనారోగ్య కారణాలతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సభ్యులు ఈ హెల్త్ కార్డుల ద్వారా రాయితీతో కూడిన వైద్యం చేయించుకునే అవకాశం ఉందని చెప్పారు. జర్నలిస్టుల సమస్యలను గుర్తించి వారికి హెల్త్ కార్డులు మంజూరు చేసిన లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రత్తిపాడు సి. ఐ. శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగం నాలుగో మూలస్థంభం పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియా అని అన్నారు. అనంతరం విలేకరులకు సి. ఐ. చేతుల మీదుగా హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఏపీ డబ్ల్యూయూజె నాయకులు భక్త వత్సలం, జిల్లా కార్యదర్శి రాంబాబు, జిల్లా కోశాధికారి ఫణింద్ర, షరీఫ్, ఎం సుబ్బారావు, ప్రత్తిపాడు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు నరిశెట్టి వీరభద్రరావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పరమేశ్వరరావు, యూనియన్ సభ్యులు, పాత్రికేయులు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# సృష్టికర్తను గుర్తించి ఆరాధించడమే మానవ ధర్మం

– జనాబ్ సయ్యద్ ఇలియాస్



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** సృష్టికర్తను గుర్తించి ఆరాధించడమే మానవ ధర్మం అని జనాబ్ సయ్యద్ ఇలియాస్ అన్నారు. మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం బసవతారక నగర్ మస్జీద్ –ఎ–మొహమ్మద్ లో శుక్రవారం ఆయన ఖుత్బా (ప్రసంగం) చేశారు. సృష్టి ధర్మం ఇస్లాం అని, 1400సంవత్సరాలకు ముందు వచ్చిన ధర్మం ఎంతమాత్రం కాదన్నారు. ఇస్లాం సృష్టి ఆరంభం నుంచి ఉన్న ధర్మం అన్నారు. అల్లాహ్ సృష్టిలో చిట్టచివరిగా పుట్టించిన వాడు మానవుడు అన్నారు. ఎంతో ఉన్నతుడిగా పుట్టించబడిన మానవుడు తన కర్మల ద్వారా అధోగతిపాలై దిగజారిపోతున్నాడని చెప్పారు. మానవుడు దైవ ధర్మాన్ని తప్పుతాడో అప్పుడు సృష్టి కూడా లయ తప్పుతుందన్నారు. భూకంపాలు, సునామీలు, యుద్ధాలు దైవ శిక్షలేనని మానవులు గ్రహించాలన్నారు. దేవుడి అనుగ్రహాలు రెండు రకాలు అని, వాటిలో ఒకటి మనం అడగకుండానే అల్లా ప్రసాదించేవి అయితే... మనం అడిగితే ప్రసాదించేవి రెండవ రకం అనుగ్రహాలు అన్నారు. అల్లాహ్ అనుగ్రహాలను లెక్కించలేమన్నారు. భూమిని పాన్పుగా, ఆకాశాన్ని కప్పుగా చేశాడన్నారు. సూర్యుడు, గాలి, వాన, ఎండ, నీరు, నిప్పు అల్లా అనుగ్రహాలేనన్నారు. ఇక మానవ శరీరంలో ఎన్నో అల్లాహ్ అనుగ్రహాలు ఉన్నాయన్నారు. మానవుడు చూసేందుకు కళ్ళు, వినేందుకు చెవులు, మాట్లాడేందుకు నాలుకను, ఆలోచించేందుకు మేధస్సును ప్రసాదించాడన్నారు. మానవ జీవితానికి గ్యారెంటీ లేదని, అటువంటి జీవితం కోసం ఒకరినొకరు మోసగించుకోవడం బాధాకరమన్నారు. ఆదం పుత్రుడు రెండు విషయాల్లో ఏమరపాటుకు గురి అవుతాడని అల్లాహ్ చెప్పారన్నారు. వాటిలో ఒకటి ఆరోగ్యం కాగా మరొకటి తీరిక అన్నారు. మానవులు సమయానికి సరిగా తినక బాధ్యతారాహిత్యంతో ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారని చెప్పారు. ఎంతో విలువైన జీవితాన్ని ప్రసాదించిన అల్లాహ్ వద్ద మోకరిల్లేందుకు సమయం ఉండటం లేదన్నారు. మానవుడు నన్ను ఎవరూ పట్టుకోలేరని అనుకుంటూ పాలు తాగే పిల్లిలా వ్యవహరిస్తున్నాడన్నారు. నేడు వ్యాపారాల్లో మోసాలు నానాటికీ పెరిగిపోతున్నాయని, ఒక వ్యక్తి దగ్గర ధనం ఉంటే వందమంది అతని ధనాన్ని స్వాహా చేసేందుకు యత్నిస్తున్నారన్నారు. వ్యాపారస్తులు లోపాలు ఉన్న వస్తువును అమ్మేటప్పుడు అవి చూపించి మాత్రమే అమ్మాలని, అంతేగానీ మోసగించరాదన్నారు. ఇస్లాంలో వ్యాపారం అంటే పరస్పరం పెట్టుబడులు పెట్టడమని, లాభ, నష్టాలను ఇరువురూ భరించినప్పుడే అటువంటి సంపాదన హలాల్ అవుతుందన్నారు. అవసరాల కోసం అప్పు తీసుకుంటుంటారని, కొందరికి అప్పు తీర్చే ఉద్దేశం ఉండటం లేదన్నారు. అప్పు తీర్చ లేకపోతే క్షమాపణలు కోరుకోవాలన్నారు. అప్పులు ఉన్న వ్యక్తి చనిపోతే ప్రవక్త (స.అ.సం) అతని జనాజా నమాజ్ కూడా చదివించలేదన్నారు. చివరకు మృతుని కుమారుడు తన తండ్రి చేసిన అప్పులు తాను తీరుస్తానని హామీ ఇవ్వడంతో అప్పుడు ప్రవక్త (స.అ.సం) మృతుడి జనాజా నమాజ్ చదివించారని గుర్తు చేశారు. నేటి ముస్లిం సమాజంలో తాయెత్తులు ధరించి చనిపోయిన ముస్లింలకు జనాజా నమాజ్ చదివిస్తున్నారని, వాస్తవానికి అటువంటి వారికి జనాజా నమాజ్ చదివించరాదన్నారు. ముస్లింలు ఐదు పూటలా మసీదులకు వెళ్లి నమాజ్ చేస్తే సరిపోదని, ప్రతి విషయంలో న్యాయబద్ధంగా వ్యవహరించాలన్నారు.

# పేద ప్రజల తరుఫున పోరాడేది కమ్యునిస్టు పార్టీనే

– సమాజంలో అసమానతలను రూపుమాపేందుకు ఎర్రజెండా పోరాటం
– సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ మారుతీ వరప్రసాద్




**చిలకలూరిపేట, మేజర్న్యూస్ :** పేద ప్రజలు, కార్మికులు, అణగారిన వర్గాల వారి కోసం అండగా నిలిచే పార్టీ సీపీఐ అని ఆ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ మారుతీ వరప్రసాద్ చెప్పారు. మండలంలోని వేలూరు గ్రామంలో సీపీఐ 20వ గ్రామ మహాసభను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపేందుకు, ప్రజల పక్షాన ఎర్రజెండా పోరాడుతుందని వివరించారు. నిరంతరం పేద, బడుగు, బలహీన వర్గాలు, కార్మిక కర్షకుల కోసం నేటికీ అలుపెరుగని పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీలో సభ్యులమై ఉండడం మన యొక్క గర్వకారణం అని, ప్రతి ఒక్కరూ కమ్యూనిస్టులుగా సమాజంలో జరుగుతున్న అవినీతి, అన్యాయం దురాక్రమణలపై పోరాటం చేయాలని, అప్పుడే నిజమైన కమ్యూనిస్టుని తెలియజేశారు. కార్మికులు కర్షకులు హక్కుల గూర్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దేశం కోసం, దేశ ప్రజల కోసం జరిగిన అనేక ప్రజా ఉద్యమాలను భారతకమ్యూనిస్టు పార్టీ ముందుండి నడిపిందని, పెట్టుబడిదారి విధానానికి, దోపిడీకి, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించి కార్మిక కర్షక ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతోందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా ప్రతి మూడేళ్లకు ఒకసారి కమ్యూనిస్టు పార్టీ మహాసభలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. దీనిలో భాగంగా శాఖ, మండల, జిల్లా మహాసభలు జరుపుకుంటామన్నారు. ఇప్పటికే జిల్లాల్లోని శాఖలు మండల పట్టణ నియోజక వర్గ జిల్లాల మహాసభలు కొన్ని పూర్తి అయ్యాయని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ కార్యదర్శిగా ఎలికా శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా ఉట్ల వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏరియా ఇన్చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబురావు, ఇన్చార్జి సహాయ కార్యదర్శి ధనరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, సర్పంచ్ తిరుపతయ్య, నాయకులు కందిమళ్ల వెంకటేశ్వర్లు, , బొంత సుబ్బారావు, బొంత కోటేశ్వరరావు, చౌటుపల్లి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధానికి సహకరించండి



**తెనాలి, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ వల్ల అనేక అనర్థాలు కలుగుతాయని ప్రజలు ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక పేర్కొన్నారు. తెనాలి పురపాలకశాఖ సంఘం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ర్యాలీని చైర్ పర్సన్ రాధిక ప్రారంభించారు. మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ వద్ద నుండి బోసు రోడ్డు మీదుగా చిట్టిఆంజనేయ స్వామి గుడి వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. ప్లాస్టిక్ నిషేధానికి పుర ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ లక్ష్మీపతి రావు కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు, కౌన్సిలర్ కొమ్మరబత్తుని జయపాల్, హెల్త్ ఆఫీసర్ ఏసుబాబు, డిఇఇలు, ఏ ఇఇ లు మరియు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన భాద్యత మనందరి మీద ఉన్నది




**పెదనందిపాడు: మేజర్ న్యూస్ :** గ్రామంలో పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన భాద్యత మనందరి మీద ఉన్నదని తహసీల్దార్ హేనప్రియ అన్నారు. శనివారం ఉదయం పెదనందిపాడు గ్రామం లో ప్రజలకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా షాపులకు తిరుగుతూ ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్ లు వాడరాదని విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి షాప్ యజమానులకు అవగాహన కలిసి కల్పించారు. ప్లాస్టిక్ కవర్లు, బాటిల్ లు అమ్మితే వారికి జరిమానా విధించునున్నట్లు ఆమె షాప్ ల వారికి సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ లక్ష్మిదేవి, పంచాయతీ కార్యదర్శి శ్వేత, పెదనందిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్ల బిగింపు ఉపసంహరించుకోవాలి

– సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** సామాన్యునిపై విద్యుత్ భారాలు మోపే స్మార్ట్ మీటర్ల బిగింపుతో సామాన్య మధ్యతరగతి ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. శనివారం మంగళగిరి మండలం చిన కాకాని సీపీఐ పార్టీ కార్యాలయం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లబిగింపునుఉపసంహరించుకోవాలని అన్నారు. విద్యుత్ చార్జీల పెంపు పేద మధ్యతరగతి ప్రజలపై పెనుభారంగా మారాయని అన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూరుస్తూ ప్రజల నడ్డి విరుస్తున్నాయని విమర్శించారు. అదానీకి లాభం చేకూర్చే విధంగా స్మార్ట్ మీటర్లను కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలలో అమలుపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సీపీఎం మండల కార్యదర్శి ఉద్దంటి దుర్గారావు, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కటారి జేసుదాస్, జాలాది విజయేందర్ రావు, పంతగాని మరియదాసు, జూటూరు శంకర్రావు, షేక్ మదీనా, పొదిలి మరియదాసు, జాలాది నవీన్, తాడిబోయిన నరేంద్ర, సీపీఎం నాయకులు భీమిరెడ్డి కోటేశ్వరి, తమ్మ ప్రసాద్ రెడ్డి, గండికోట బాబు వరప్రసాద్, సీతారామాంజనేయులు, గద్దం అజయ్, మేడా శివయ్య, పాలేటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడుల కోసం పోటీపడతాం...

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐ సి ఏ ఐ) అన్నది భారతదేశ మేధోశక్తికి వెన్నెముక లాంటిది. ఐసిఎఐ స్థాపించి 76 సంవత్సరాలు నిండినా ఆ సంస్థ ఇప్పటికీ యవ్వనంగానే ఉంది. ఇది భారతదేశంలో అతిపెద్ద సంస్థగా మాత్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్ గా ఉందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గుంటూరు బండ్లమూడి గార్డెన్స్ లో ఐసిఎఐ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యాన "స్ఫూర్తి" పేరుతో నిర్వహించిన మెగా సిఏ విద్యార్థుల సమావేశానికి లోకేష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఐసిఎఐ ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన, విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందింది. ప్రపంచంలో ఫోరెన్సిక్ అకౌంటింగ్ ప్రమాణాలతో పనిచేస్తున్న మొట్టమొదటి సంస్థ ఇది. ఐసిఎఐ ద్వారా 10లక్షలమందికి పైగా చార్టర్డ్ అకౌంటింగ్ విద్యను అభ్యసిస్తుండగా, ప్రతిఏటా 2లక్షలమంది పరీక్షలు రాస్తున్నారు. 4.07 లక్షల మంది సభ్యులు, 54 విదేశీ చాప్టర్లు కలిగిన అతిపెద్ద సంస్థ ఐసిఎఐ. వ్యాపారం ఎక్కడ ఉంటే భారత్ అక్కడ ఉంటుంది, భారత్ ఎక్కడ ఉంటే అక్కడ ఐ సి ఏ ఐ ఉంటుంది.

**సిఏ కోర్సు నిబద్ధతతో కూడుకున్న విద్య**

భారతదేశం గర్వించదగిన ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐ సి ఏ ఐ) కుటుంబసభ్యులు అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నేను చార్టర్డ్ అకౌంటెంట్ కాకపోయినా స్టాన్ఫోర్డ్ ఎంబీఏ గ్రాడ్యుయేట్ గా సిఏ ప్రాధాన్యత నాకు తెలుసు. ఇది కేవలం ఒక కోర్సు కాదు, నిబద్ధత కూడుకున్న విద్య. మా కుటుంబ వ్యాపారాల్లో సిఏల కష్టాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. వ్యాపారాల్లో స్పష్టత లోపించినపుడు మేము సిఏ వైపే చూస్తాము. పాలనా వ్యవస్థలో బడ్జెట్ ఆమోదం ఉన్న ప్రతి ప్రభుత్వ ఫైల్‌కు ఆడిటర్ల ఆమోద ముద్ర అవసరం. వ్యవస్థపై నమ్మకం కోసం మేము చార్టర్డ్ అకౌంటెంట్‌పై ఆధారపడతాం. సీఏలు కేవలం సంఖ్యా విశ్లేషకులు మాత్రమే కాదు, వారు ఆర్థిక వృద్ధి చోదకులు. వారు వ్యాపారాల కు మూలధనాన్ని సేకరించడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి సహాయం చేస్తారు. సేకరించిన ప్రతి రూపాయి, సృష్టించబడిన ప్రతి ఉద్యోగం కథలో సీఏ పాత్ర ఉంటుంది. మా ప్రభుత్వం సీఏల ఇన్‌పుట్‌లకు విలువ ఇస్తుంది, పాలనా నిర్ణయాలలో మేము సీఏలను సంప్రదిస్తాము. మీరు బ్యాలెన్స్ షీట్‌లను మాత్రమే ధృవీకరించరు, రాష్ట్ర ఆర్థిక వెన్నెముకను తయారు చేస్తారు. న్యూ ఏజ్ సీఏ అనేది కాలిక్యులేటర్ కంటే ఎక్కువ. నేటి సీఏలు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచవ్యాప్తంగా అవగాహన, AI ఆధారిత కమ్యూనికేషన్, నైతికత కలిగి ఉండాలి.

**చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు**

భారతదేశ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు నగరం. ఆశ్చర్యకరంగా గుంటూరు సిటీ వైద్యులు, ఇంజనీర్లకంటే ఎక్కువగా సిఏలను తయారుచేస్తోంది. డాక్టర్లు, ఇంజనీర్లకంటే సిఏ చదువుతున్న 10వేలమంది విద్యార్థుల సంఖ్య ఎక్కువ. అత్యుత్తమ ప్రతిభ, అధిక ఉత్తీర్ణత శాతంతో సమున్నత లక్ష్యాలు కలిగిన చార్టర్డ్ అకౌంటెంట్లు గుంటూరుకే సొంతం. గుంటూరు నుండి గల్ఫ్, అమెరికా, ఆస్ట్రేలియా వరకు విస్తరించిన తెలుగు సి ఎ లు భారతదేశం గర్వపడేలా ప్రతిభను చాటుతున్నారు. సిఏ వృత్తిలో ప్రవేశించడం కష్టం, విస్మరించడం అసాధ్యం. సిఏ కోర్సు కష్టతరమైనది అయినప్పటికీ యువతను ఉన్నత శిఖరాల్లో నిలబెడుతుంది. వజ్రాన్ని తయారుచేయడం ఎంతకష్టమో సిఏ డిగ్రీ సాధించడం కూడా అంతే కష్టం.

**ఆర్థికాభివృద్ధిలో సిఏల పాత్ర కీలకం**

సిఏ వృత్తిపన్నులు, చట్టం, బ్యాంకింగ్, పెట్టుబడులు, సాంకేతికత, విధానం వంటి రంగాల్లో విస్తరించి ఉంది. ప్రతి బ్యాలెన్స్ షీట్ వెనుక ఒక టాలెంట్ బ్రెయిన్ ఉంటుంది. ఆ బ్రెయిన్ పేరే చార్టర్డ్ ఎకౌంటెంట్. వికసిత్ భారత్ లో భాగంగా 2047నాటికి $30 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అవతరించాలన్నది ప్రధాని మోడీజీ ఆకాంక్ష కాగా, అందులో $2.4 ట్రిలియన్ సాధించాలన్నది ఆంధ్రప్రదేశ్ లక్ష్యం. ఇది కఠినమైనది అయినప్పటికీ అసాధ్యం కాదు. భారతదేశానికి గర్వకారణంగా నిలిచే భవిష్యత్ ఆర్థిక వృద్ధిలో భాగస్వామి కావడం ఎపి బాధ్యతగా భావిస్తోంది. దేశ ఆర్థికాభివృద్ధిలో ఎపి ప్రస్తుత వాటా 4.85% కాగా, 2047 నాటికి 6.67%గా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గతంలో 10 నుంచి 12శాతం వరకు వృద్ధి రేటు సాధించిన మనం, నిర్ణీత లక్ష్యాన్ని చేరుకోవడానికి భవిష్యత్తులో 15శాతం వరకు వృద్ధిరేటు సాధించాల్సి ఉంటుంది. ఈ మహోన్నత లక్ష్యసాధనలో చార్టర్డ్ అకౌంటెంట్లు కీలకపాత్ర వహించాల్సి ఉంది.

**క్వాంటమ్ తో మారనున్న రూపురేఖలు**

సౌత్ ఆసియా లోనే మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతిలో ఆవిష్కృతం కాబోతోంది. గతంలో జన్మభూమి, స్వయం సహాయక సంఘాలు, ఇ-గవర్నెన్స్, ఐటీ హబ్‌లతో రాష్ట్ర చిత్రపటాన్ని మార్చేసిన చంద్రబాబునాయుడు... ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీతో ఎపి రూపురేఖలు మార్చబోతున్నారు. మేం మార్పుకోసం వేచిచూడకుండా ఇక్కడ నుంచే మార్పునకు శ్రీకారం చుడుతున్నాం. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీపడుతున్నాం. అభివృద్ధి కోసం పోటీపడతామే తప్ప.... రాజకీయ ఘర్షణ మా అభిమతం కాదు. అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో ముందుకు వెళ్తున్నాం. కర్నూలులో డ్రోన్ సిటీ, కడపలో స్టీల్ ప్లాంట్, విశాఖలో ఏ ఎన్ ఎస్ ఆర్, సత్వ జిసిసితో పాటు ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంటు రాబోతున్నాయి.

**చంద్రబాబు నుంచి స్ఫూర్తి పొందా**

నేను విజనరీ లీడర్ చంద్రబాబు గారినుంచి స్ఫూర్తి పొందాను. ఆయన 75ఏళ్ల వయసులో 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారు. మాన్యుఫాక్చరింగ్, ఎనర్జీ, ఐటి, ఫార్మా... అన్ని రంగాల్లో ఏపీని నెం.1 గా నిలపాలన్నదే మా లక్ష్యం. రాబోయే మూడేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నా. యువత రాజకీయాల్లోకి రావాలి, తెలుగుదేశం పార్టీ యువత, విద్యావంతులను ప్రోత్సహిస్తుంది. మహిళా సాధికారిత ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యం. మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి. 1992లో చంద్రబాబు గారు ప్రారంభించిన హెరిటేజ్ ను నా తల్లి భువనేశ్వరి, భార్య బ్రహ్మణి సమర్థవంతంగా నిర్మిస్తున్నారు.

**సిఏల భాగస్వామ్యంతో అవినీతికి చెక్**

నేటి ప్రపంచంలో, ఐక్యూ మంచిది, ఈక్యూ మంచిది. కానీ టిక్యూ (టెక్ కోషెంట్) కూడా తప్పనిసరి. పదునుగా, నైతికంగా, తాజాగా ఉండండి. మీరే మా పెట్టుబడి. లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించి, ఆచరణాత్మకంగా, సానుకూలంగా ఉండండి. మీరు ఎంచుకున్న ప్రయాణం కష్టమైందే కానీ మీకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. సీనియర్లు, మెంటర్లు, మెరుగైన ఎకోసిస్టమ్ ద్వారా మెళుకువలు నేర్చుకోండి. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని నమ్ముతారు, మేము మిమ్మల్ని నమ్ముతాము. సిఏ ఉత్తీర్ణత సాధించడం కేవలం ఒక మైలురాయి కాదు, ఇది మీ జీవితానికి మణిహారం లాంటిది. నిద్రపోతున్న వారిని మేల్కొల్పండి, దేశాన్ని మేల్కొల్పండి అన్నది ఐసిఎఐ నినాదం. భారతదేశ ఆర్థికవ్యవస్థకు మీరే గుండెకాయ.

సిఏలు పాలనా వ్యవస్థలోకి వస్తే అవినీతిని రూపుమాపడం సులభతరమవుతుంది. మనమంతా కలసి భారతదేశాన్ని, ఆంధ్రప్రదేశ్ ను ప్రగతిపథం వైపు నడిపిద్దాం. భవిష్యత్తు మీది, లక్ష్యం మాది, ప్రభుత్వం మీతో ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పనలో సిఏలు భాగస్వాములు కావాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఐసిఎఐ వైస్ ప్రెసిడెంట్ డి.ప్రసన్నకుమార్, సదరన్ ఇండియా రీజనల్ కౌన్సిల్ (ఎస్ ఐ ఆర్ సి) వైస్ చైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు, గుంటూరు బ్రాంచి చైర్మన్ ఎన్.రాజశేఖర్, సదరన్ ఇండియా చార్టర్డ్ అకౌంటెంట్స్ స్టూడెంట్స్ అసోసియేషన్ గుంటూరు బ్రాంచ్ చైర్మన్ చింతా రఘునందన్, వైస్ చైర్మన్ బి.ఝాన్సీ లక్ష్మి, కార్యదర్శి వనిమిరెడ్డి వి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత..

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు, అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు శనివారం తెల్లవారుజామున స్వాధీనం చేసుకున్నారు. పాత గుంటూరు పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం. ఆర్టీసీ కాలనీ నుంచి రెడ్డిపాలెం కు చెందిన ఏడుకొండలు అనే వ్యక్తి రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ట్లు పక్కా సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. సుమారు 40 బస్తాల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఆటోను సీజ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు...

# కోలాహలంగా నందివెలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జి పున:ప్రారంభం

**మొదటిపేజి తరువాయి**

కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా వెళ్లారు. జై చంద్రబాబు, జై పెమ్మసాని, జై నసీర్ అంటూ నినాదాలు చేసుకుంటూ బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం నందివెలుగు బ్రిడ్జిగా నామకరణం చేస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్లుగా నిలిచిన బ్రిడ్జి పనులకు తిరిగి ప్రారంభించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. పాత ప్రభుత్వ హయాంలో ఒక్క ఇటుక కూడా వేయని వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. 6-8 నెలల్లో బ్రిడ్జి పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనులు వేగంగా చేపడుతున్నామని వెల్లడించారు. ప్రతి రోజూ వేలాది మంది ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గం చూపించనున్నామని తెలిపారు. అర్ధంతరంగా నిలిచిపోయిన నందివెలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం గత ఐదేళ్లలో తాము పోరాటాలు చేశామని, అయితే కనీసం పట్టించుకోలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కృషి ఆర్‌ఓబీ ప్రాజెక్ట్ కు ముందడుగు పడిందని చెప్పారు. వెంటనే రీ-ఎస్టిమేషన్, నిధుల మంజూరుకు చేయించారని అన్నారు. ఈ ప్రాజెక్టు కోసం సహకరించిన సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రజక కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

## రూ.71.50 లక్షలతో రెండు అభివృద్ధి

**మొదటిపేజి తరువాయి**

చేయడం జరిగింది. తాను ఈ డివిజన్ లో ఎన్నికల ప్రచారానికి వచ్చిన సమయంలో రజకులకు ఒక కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని హామీని ఇవ్వటం జరిగింది.ఇందులో భాగంగా రూ.21.50 లక్షలతో నేడు మొదటి అంతస్తు నిర్మాణానికి శంకుస్థాపన చేయటం జరిగింది. అదేవిధంగా కొరిటపాడు మహా ప్రస్థానం నుండి ముత్యాల రెడ్డి నగర్ మెయిన్ రోడ్డు వరకు రోడ్డు దెబ్బ తినింది. దీని వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీనికి పరిష్కారంగా రూ.50 లక్షలతో RCC రిటైనింగ్ వాల్ మరియు సీసీ రోడ్డు నిర్మించబోతున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి వెంకటేశ్వరావు, నూహన్ నజీర్, దుడికి సాంబయ్య, షేక్ రఫీ, నాగులు మీరా,శంకర్, రామారావు, నాగరాజు, సంజీవ్ రావు, గుర్రం ప్రసాద్, మొవ్వ వేణు బాబు తదితరులు పాల్గొన్నారు.

# శుభం మహేశ్వరి ఓల్డ్ స్టోరేజ్ అగ్ని బాధితులకు నష్ట పరిహారం అందజేత

జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా తో కలిసి దుగ్గిరాలలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీ లో అగ్ని ప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులకు ఇన్సూరెన్స్ కంపెనీ మంజూరు చేసిన నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ 2024 జనవరిలో దుగ్గిరాలలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో జరిగిన ఘోర అగ్నిప్రమాదంతో రైతుల వేలాది పసుపు బస్తాలు బుగ్గిపాలయ్యాయి. వీరిలో 294 మంది రైతులు, 14 మంది ట్రేడర్లు కు చెందిన దాదాపు 1.23 లక్షల పసుపు బ్యాగులు సూమారు రూ. 45 కోట్లు నష్టం జరిగిందన్నారు. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే, సమస్యను చంద్రబాబు నాయుడు ప్రతిపక్షనేతగా అప్పటి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా వైసీపీ ప్రభుత్వం స్పందించలేదన్నారు. అదే ఆర్థిక సంవత్సరంలో చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇన్సూరెన్స్ క్లెయిమ్ ప్రక్రియ క్లిష్టంగా మారిందని. ఫైనాన్షియల్ ఇయర్ ముగిసిన తర్వాత మేము అధికారులు, నిపుణులను కలుపుకొని, అంచనాలు, నివేదికలు, ఫోటోలు, డాక్యుమెంటేషన్ పునర్నిర్మించాల్సి వచ్చిందన్నారు. అనంతర దశలో అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సలహాలను అనుసరిస్తూ ఎంపీగా, కేంద్ర మంత్రిగా నేను వెంటనే స్పందించి, అధికారులతో సమీక్షలు, నివేదికలు, రివైజ్డ్ అంచనాలు సిద్ధం చేయించామని. ఈ మొత్తం ప్రక్రియలో నాలుగు సార్లు కీలకమైన అధికారులు బదిలీ అయ్యారని, ప్రతి దఫా కొత్త అధికారులతో మళ్లీ ప్రారంభించాల్సి వచ్చిందన్నారు. ఈ విషయం మంత్రి నారా లోకేష్ గారి నియోజకవర్గంలో జరిగిందని, ఆయనే మొదటి నుండీ పదిసార్లు ఫాలోఅప్ చేస్తూ, రైతులకు న్యాయం జరిగేలా చొరవ చూపించారన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నా నాయుడు చొరవ తీసుకున్నారన్నారు. ఈ విషయాన్ని రాజకీయంగా కాకుండా, రైతుల జీవన భద్రత కోణంలో చూసామని, నష్టపోయిన అన్నదాతకు అండగా నిలవడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. రైతులకు మద్దతుగా ప్రతి మెటర్ ఫాలోఅప్ చేస్తున్నామన్నారు. బీమా కంపెనీతో నిరంతర చర్చలతో రూ. 36 కోట్లకు పైగా క్లెయిమ్ తెప్పించగలిగామని, అధికారులతో నేను 12 సార్లు ప్రత్యక్షంగా సమీక్షలు నిర్వహించాను. మా కార్యాలయం నుండి 200కిపైగా ఫోన్ కాల్స్ చేశారు. ఈ కృషిలో కలెక్టర్ నాగలక్ష్మి , జాయింట్ కలెక్టర్ భార్గవ్, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ్ గారు, గారు ఎంతో చొరవచూపి పనిచేశారు. ఈ మొత్తం బీమా పరిహారంలో రూ. 20 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్లగా, రూ. 4.75 కోట్లు ట్రేడర్లకు, మరో రూ. 10 కోట్లు శుభం కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యానికి విడుదలయ్యాయి. అయితే వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు గారి సమక్షంలో, కలెక్టర్ ఎదుట కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం ఆ డబ్బును కూడా రైతులకే ఇస్తామని వాగ్దానం చేసి, ఇప్పుడు ఆ మాటనుంచి వెనకడుగు వేయడం బాధాకరం అన్నారు. రైతులు నష్టపోయారు కాబట్టి, ఆ మొత్తాన్ని కూడా రైతులకే ఇవ్వాల్సిన బాధ్యత ఉందని, లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం ను హెచ్చరిస్తున్నామన్నారు. రైతులకు క్వింటాల్ రూ.7 వేలు చొప్పున నష్టాన్ని అంచనా వేసి, ఆ దిశగా చర్యలు ప్రారంభించామని, మొదటి విడతగా ఈ రోజు చెక్కులను అందిస్తున్నామన్నారు. ఇదంతా కేవలం ఒక బాధ్యతే కాకుండా ఇది మనపై ప్రజలు ఉంచిన నమ్మకానికి ఇచ్చే సమాధానం అన్నారు. ఇంకా రైతులకు అందాల్సిన చెల్లింపుపై కేంద్రం, రాష్ట్ర స్థాయిల్లో చర్చలు జరుగుతున్నాయి. పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు కృషి చేస్తామన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ మాట్లాడుతూ దుగ్గిరాలలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీ అగ్నిప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతులకు కొంత భాగం నగదు మాత్రమే అందిస్తున్నామని, త్వరలోనే పూర్తి స్థాయిలో మిగిలిన నష్ట పరిహారం అందించటం జరుగుతుందన్నారు. నష్ట పరిహారం అందుకున్న బాధిత రైతులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీ అగ్నిప్రమాదంలో నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం అందించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు నిరంతరం కృషి చేశారన్నారు. రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్ననాయుడు, జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్, తెనాలి సబ్ కలెక్టర్ కు ఇతర కూటమి నాయకులుకు ప్రత్యేకంగా దన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ , జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా నష్టపరిహారం రూ. 20,54,32,209 చెక్కును బాధిత రైతులకు అందించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజా వలి, డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు, మార్కెటింగ్ శాఖ ఏడీ సత్యన్నారాయణ చౌదరీ, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిద్దాం



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి సహాయ మలేరియా అధికారి కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని దాని వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. స్థానిక హట్కోకాలనీ యందు ప్రజలకు ప్లాస్టిక్ వినియోగంపై కలిగే అనారోగ్య సమస్యలను గురించి వివరించారు. కార్యక్రమంలో తెనాలి గ్రామీణ సబ్ యూనిట్ అధికారి వంగల పున్నారెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం కాన్సర్‌కి కారణం అవుతాయన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరారు. తెనాలి పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, గుద్దంటి రవికుమార్ ప్రసంగించారు. అనంతరము అందె బాలచంద్రమౌళి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా ప్లాస్టిక్ వినియోగంపై నిషేధము కొరకు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని మలేరియా, ఫైలేరియా విభాగాల సిబ్బందితో చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ దీపాల శ్రీనివాసరావు,దాసరి మల్లేశ్వర రావు, తిరువీధుల శివరామ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## యువత భవిత కోసమే ఉద్యోగ కల్పన కూటమి లక్ష్యం



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు యువతకు ఉద్యోగ కల్పనలో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని యువతకు లక్షలాది ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు కల్పించాలని ధ్యేయంతో ఇటీవల జాతీయ, అంతర్జాతీయ స్థాయి కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. దీని వలన రాష్ట్రంలోని చదువుకున్న యువతకు ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. దీనిపై దృష్టి సారించిన ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తూ దేశ, విదేశాల్లోని ప్రముఖ కంపెనీలతో చర్చలు జరుగుతుందన్నారు. ఈ మేరకు అనేక ఒప్పందాలు కుదుర్చుకోవడం శుభ పరిణామం అని సురేష్ కుమార్ తెలిపారు. ఇచ్చిన మాట తప్పకుండా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం వచ్చి నా ఏడాది కాలంలోనే వడివడిగా అడుగులు వేస్తూ ఉద్యోగ కల్పనకు కృషి చేస్తుందని వెల్లడించారు. ప్రతి ఒక్కరికి స్వయం ఉపాధి కల్పించి తమ కాళ్ళపై తాము నిలబడేలా కూటమి ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో యువతకు ఉద్యోగ కల్పన చేయలేదని విమర్శించారు. ఏ ఒక్కరికి ఉద్యోగ కల్పన లేదన్నారు .నేటి కూటమి ప్రభుత్వ పాలన లో సంక్షేమ పథకాలు అమలుతో పాటు, ఉద్యోగ కల్పనకు కృషి చేస్తుందని చెప్పారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై నమ్మకం విశ్వాసంతో ఉన్నారని తెలిపారు.

## ప్లాస్టిక్ వద్దు పేపర్ కవర్లు ముద్దు పేరిట ర్యాలీ






**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం దుగ్గిరాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బయలుదేరి పోలీస్ స్టేషన్, శివాలయం సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. తదుపరి రథం సెంటర్ వద్ద మానవ హారం నిర్వహించి ప్లాస్టిక్ ను. తరిమివేద్దాం అంటూ నినాదాలు చేశారు. తదనంతరం మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు .సింగిల్ . యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. దుకాణాల యజమానులకు ప్లాస్టిక్ కవర్స్ నిషేధం గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు ,సర్పంచి బి ఖుషి భాయ్, గూడూరు వెంకటరావు ,మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, గద్దే వాసు, కొంగర జోగేంద్ర ప్రసాద్ , చంటి, పి. రవి ,ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని, ఏపీఎం సురేష్,పంచాయతీ కార్యదర్శి కె . వివేకానంద, విద్యార్థులు సచివాలయ సిబ్బంది ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ఏపీ గ్రీన్ హైడ్రోజన్ అసోసియేషన్

**– అమరావతి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ లో నిర్ణయం**
**–ఘనంగా ముగిసిన ఎస్ఆర్ఎం గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
నీరుకొండ ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శుక్రవారం సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభించిన జాతీయ స్థాయి గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ శనివారం సాయంత్రం ఘనంగా ముగిసింది. ఈ సదస్సులో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, వినిమయం, పెట్టుబడులు వంటి అంశాలపై ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకుంది. త్వరలో అమరావతిని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా అభివృద్ధి చేయనున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ అసోసియేషన్ ను ఏర్పాటు చేయాలని డిక్లరేషన్లో పొందుపరచనున్నామని ఏపీ రెన్యూవబుల్ ఎనర్జీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ బాబు మీడియాకు వెల్లడించారు. అసోసియేషన్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను ప్రభుత్వానికి అందజేయనున్నామని, ఇందులో భాగంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, పరిశ్రమల స్థాపన వంటి అభివృద్ధి అంశాలపై ఏడాదికోసారి సమీక్ష నిర్వహించుకోనున్నామన్నారు. ఈ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలువురు పారిశ్రామికవేత్తలు, వర్సిటీ నిపుణులు, మేధావులు సభ్యులుగా ఉంటారని వివరించారు.

**ఆకట్టుకున్న ప్లీనరీ సెషన్స్...**

గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ సందర్భంగా ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ప్లీనరీ సెషన్స్ వర్ధమాన పరిశోధకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గ్రీన్ హైడ్రోజన్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన నిపుణులను యూనివర్సిటీ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను ప్రధానం చేసింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రీసెర్చ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య నారాయణరావు, యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ సతీష్ కుమార్, రెన్యూవబుల్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఏపీ మేనేజింగ్ డైరెక్టర్ కమలాకరా బాబు, సుజిత్ పిల్లై, సమ్మిట్ కన్వీనర్ డాక్టర్ మారం పార్థసారది, సుజిత్ కల్లూరి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సహకారంతోనే స్వచ్ఛ చిలకలూరిపేట సాధ్యమవుతుంది : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ :**
పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరి సహకారంతో రాష్ట్రంలోని 100కు పైగా మున్సిపాలిటీల్లో చిలకలూరిపేట మున్సిపాలిటీ స్వచ్ఛాంధ్ర ర్యాంకుల్లో 15వ స్థానంలో నిలిచిందని, అందుకు కారణమైన అధికారులు.. సిబ్బంది.. కౌన్సిలర్లను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కూటమిప్రభుత్వ సంకల్పం.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పిలుపుతో శనివారం పట్టణంలో జరిగిన స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి. చెత్తసేకరణ నిమిత్తం రూ. 4లక్షలతో కొనుగోలు చేసిన తోపుడుబండ్లు, డస్ట్ బిన్లను మున్సిపల్ సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శానిటరీ విభాగంలో బాగా పనిచేసిన కార్మికులను ప్రత్తిపాటి అభినందనలు తెలిపి సత్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన ప్రత్తిపాటి. కార్యక్రమంలో భాగంగా ప్రజలతో కలిసి స్వచ్ఛాంధ్ర ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ పట్టణంలోని మద్దిమల్లయ్య వీధి నుంచి మెయిన్ బజార్.. మెడికల్ బజార్ మీదుగా కళామందిర్ కూడలివరకు సాగింది. పట్టణంలోని ఆక్రమణల్ని తొలగించి, రోడ్ల విస్తరణ చేపట్టనున్నామని, వీధి వ్యాపారులు. దుకాణదారులు ఎవరూ రోడ్లను ఆక్రమించవద్దని, ఇప్పటికే కాలువలు దాటి ముందుకు వ్యాపారాలు పెట్టుకున్నవారు స్వచ్ఛందంగా వెనక్కు పెట్టుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. స్వచ్ఛాంధ్ర ర్యాలీలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, వైస్ చైర్మన్ గోల్డ్ శ్రీను, టీడీపీ నాయకులు పఠాన్ సమాధ్ ఖాన్, గంగా శ్రీనివాసరావు, కందుల రమణ, మద్దిబోయిన శివ, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన



**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ :**
చిలకలూరిపేటలో జిల్లా రవాణా శాఖాధికారి జి. సంజీవ్ కుమార్ ఆదేశాల మేరకు ఈరోజు, శనివారం, స్థానిక కార్యాలయంలో ఆటో రిక్షా డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిలకలూరిపేట పట్టణ సబ్ ఇన్‌స్పెక్టర్ డి. చెన్నకేశవులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మోటారు వాహన తనిఖీ అధికారి ఎన్. గోపాల్ ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని, వెనుక డోర్లు తెరిచి ఉంచడం, డ్రైవర్‌కు ఇరుపక్కలా ప్రయాణికులను కూర్చోబెట్టుకోవడం నిషిద్ధమని ఆయన స్పష్టం చేశారు. అధిక శబ్దంతో కూడిన టేప్ రికార్డర్లను వాడి శబ్ద కాలుష్యం చేయకూడదని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని సూచించారు.

## మున్సిపల్ కార్మికుల భిక్షాటన

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** తాడేపల్లిలో మున్సిపల్ కార్మికులు శనివారం సమ్మె సందర్భంగా భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం నుండి ప్యారి కంపెనీ గేటు, బోసు బొమ్మ సెంటర్ వరకు సిఐటియు కార్యాల దగ్గరకు దారి పొడవునా జోలి పెట్టి సాయం అందించాలని అర్థించారు. అనంతరం సిఐటియు కార్యాలయంలో వేముల దుర్గారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వర పాల్గొని ప్రసంగించారు. ఇంజనీర్ కార్మికుల జీతాల విషయం మీద వెంటనే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు గత సమ్మె కాల ఒప్పందాలను అమలు చేయాలని కోరారు. సంక్షేమ పథకాలు మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వర్లు,పల్లె కృష్ణ,వేణు, డేవిడ్, ఝాన్సీ,సంతోషం, వెంగమ్మ కామాక్షి రాంబాబు కొండయ్య, సిఐటియు నాయకులు వెంకట రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. మహిళా సంఘం నాయకులు డి శ్రీనివాస్ కుమారి మున్సిపల్ కార్మికుల సమ్మె పోరాటానికి మద్దతు తెలియజేస్తూ మాట్లాడారు.



# ప్లాస్టిక్ కవర్లు వద్దు... పేపర్ కవర్లు ముద్దు

**– తాడేపల్లి ఎంటీఎంసీ కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిఎంటీఎంసీ కార్యాలయం ఎదుట శనివారం డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్,టీడీపీ నాయకులతో విద్యార్థులు, డ్వాక్రామహిళలు,సచివాలయ సిబ్బంది ప్లాస్టిక్ వద్దు... పేపర్ కవర్ల ముద్దు... అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. నేల కాలుష్యంతో కీలక భూమిక పోషిస్తున్న ప్లాస్టిక్ సంచులు మానవాళికి పెను సవాల్ విసురుతున్నాయని, అటు మూగజీవాల ప్రాణాలను సైతం హరిస్తున్నాయని ఇదే కొనసాగితే రానున్న భవిష్యత్ తరాలు అనారోగ్య సమాజంలో జీవించాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గోనె (జూట్) సంచుల వాడకం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఇందులో ప్రభుత్వాల పాత్ర కన్నా ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని అన్నారు. టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ,టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు లు మాట్లాడుతూ ఇంటి నుంచి బయలుదేరే ముందే గోనె సంచి పట్టుకోవడం రానున్న ఆరోగ్యకర సమాజానికి నాంది అని అన్నారు. నేటి సమాజంలో ప్లాస్టిక్ వాడకం సర్వసాధారణమైందని, దీని వల్ల కలిగే అనర్థాలు కళ్ల ముందు కనిపిస్తున్నా పట్టించుకోని బాధ్యతారాహిత్యం అందిరిలోనూ వ్యాపిస్తుందని అన్నారు. మనం తీసుకునే అనేక రకాల ఆహారపదార్థాల ద్వారా ప్రమాదకర రసాయనాలు కడుపులోకి వెళ్లి అనర్థాలకు దారి తీస్తున్నాయని అన్నారు. దేశీయంగా సగటు వ్యక్తి నిత్య జీవితంలో ప్లాస్టిక్ సంచుల వాడకం ఓ భాగమైందని, వీటివల్ల ఎన్ని అనార్థాలున్నాయో నిపుణులు, విశ్లేషకులు, పలు అధ్యయన సంస్థలు ఎప్పటికప్పుడు వెల్లడిస్తున్నా ప్రజల్లో అవగాహన పెరగకపోగా, కనీస చైతన్యం రాకపోవడం భవిష్యత తరాలకు ఆందోళనకర సంకేతాలు చూపుతున్నాయని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడంలో బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు తన కర్తవ్యంగా భావించాలని అన్నారు. టీడీపీ తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు,టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్,మాజీకౌన్సిలర్స్ ఇట్టా భాస్కర్, కాటబత్తుని నిర్మల,సాగర్, సీనియర్ నాయకురాలు కొసరాజు శైలజ, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ తాడి బోయిన భాస్కర్, మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఉయ్యాల శ్రీనివాసరావు,పట్టణ తెలుగు యువత అధ్యక్షులు జి.నాగేశ్వరరావు,అద్దంకి మురళి,సీనియర్ నాయకులు కొయ్యగుర మల్లేశ్వరరావు తాడి బోయిన గోపి,ఆడపా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాల అడ్డా సీతారామ కోవెల సెంటర్

**– రాత్రయితే చాలు మద్యం, గంజాయి మత్తులో రచ్చ రచ్చ చేస్తోన్న యువత**
**– పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సైతం జంకుతున్న స్థానికులు**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నగర నడిబొడ్డు ప్రాంతం సీతారామ కోవెల సెంటర్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. రాత్రయితే చాలు ఆ ప్రాంతంలో కొందరు యువత మద్యం, గంజాయి సేవిస్తూ మత్తులో చిందులు వేస్తోన్నారు. స్థానిక యువత ఆగడాలు నానాటికీ పెరిగిపోతున్నా వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నా స్థానిక ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారంటే పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. తాజాగా అదే ప్రాంతానికి చెందిన యువకుడు మరి కొందరి యువకులతో కలిసి మద్యం మత్తులో వీరంగం సృష్టించిన విషయం తెలిసిందే.

**పుట్టిన రోజుల వేడుకల పేరుతో యువత హల్ చల్...**

కాగా మంగళగిరి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పుట్టిన రోజు వేడుకల పేరుతో యువత హల్ చల్ చేస్తున్నారు. తెనాలి రోడ్డు ఫ్లై ఓవర్, చిన కాకాని హాయ్ ల్యాండ్ రోడ్, టిడ్కో గృహ సముదాయ ప్రాంగణం, పార్కురోడ్ తదితర ప్రాంతాల్లో రోడ్డుకు అడ్డుగా బైకులు అడ్డుగా పెట్టి వాటిపై కేకులు కట్ చేస్తూ...బాణా సంచా పేలుస్తూ...ఆ సందర్భాల్లో ఊటుగా మద్యం సేవించి నానా హంగామా సృష్టిస్తున్నారు. ఫలితంగా ఆయా ప్రాంతాలకు చెందిన స్థానికులు అటుగా రాకపోకలు సాగించాలంటే నే భయభ్రాంతులకు లోనయ్యే పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. పలు సందర్భాల్లో యువత వెర్రి కేకలు, బైక్ లకు సైలెన్సర్లు తొలగించి శబ్దాలు చేస్తున్నారు. ఇదంతా తెలిసినప్పటికీ పోలీసుల మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి? రాజధానిలో కీలకంగా ఉన్న మంగళగిరిలో అసాంఘిక శక్తుల అణిచివేతకు తీసుకునే చర్యలు ఏమిటి? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. కాగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ వీరాస్వామి తెలిపారు.

# ఎమ్మెల్యే ప్రత్తిపాటిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన కరిముల్లా



**చిలకలూరిపేట,మేజర్‌న్యూస్ :** మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ఎన్నికైన అనంతరం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం మర్యాదపూర్వకంగా షేక్ కరీముల్లా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ గా ఎన్నికైన కరీముల్లాను ప్రత్తిపాటి పుల్లారావు వివిధ హోదాల్లోని నాయకులు సత్కరించి అభినందించారు, కరీముల్లా మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మానం వెంకటేశ్వర్లు , నెల్లూరి సదాశివరావు , జవ్వాజి మదన్ , గుర్రం నాగపూర్ణచంద్రరావు , కందుల రమణ , మద్దిరాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


# పేద ప్రజల పెన్నిధి భారత కమ్యూనిస్టు పార్టీ

**పెద్దకూరపాడు మేజర్‌న్యూస్:** పెదకూరపాడు నియోజకవర్గ సి.పి.ఐ 16వ మహాసభలు జయప్రదం చేయాలని పెద్దకూరపాడు నియోజవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన పెదకూరపాడు లో శనివారం ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు అమరావతి బస్టాండ్ సమీపంలో గల పోలీస్ క్వార్టర్ సమీపంలో సిపిఐ పెద్దకూరపాడు నియోజకవర్గ 16వ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జరిగే మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, పల్నాడు జిల్లా సిపిఐ కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్,పల్నాడు జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్,కాసా రాంబాబు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరా పట్నం,రామకృష్ణ అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొమ్మలపాటి శరత్, సిపిఐ పెదకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు, ఏరియా కార్యవర్గ సభ్యులు శరణం విజయ,ఏరియా కార్యవర్గ నాయకులు పోతుగంటి నాగేశ్వరరావు, ఎస్.కె మస్తాన్,బుజ్జి,పొన్నూరి వెంకట్రావు,పటాన్,నాగుల మీరా,కారం పూడి చెన్నకేశవరావు,సేలం ముని పాల్గొని ప్రసంగించే మహాసభను జయప్రదం చేసేందుకు పెద్దకూరపాడు నియోజకవర్గ పరిధిలో ఉన్న ఐదు మండలాల నుండి సిపిఐ కార్యకర్తలు తరలి రావాలని శ్రీనివాసరావు కోరారు. ఈ పెదకూరపాడు మండల సిపిఐ కార్యదర్శి పఠాన్ నాగుల మీర,నేలపాటి ఏసోబు,తేల ప్రసాదు,సుధాకర్, రత్న రాజు, పురుషోత్తం,నాగేశ్వరరావు, చిన్ని శేఖర్,తాళ్లూరు మల్లికార్జునరావు,రత్న బాబు తదితరులు పాల్గొని పెదకూరపాడులో కరపత్రాలు పంపిణీ చేశారు.



# ఆర్.వి.ఆర్.జె.సి విద్యార్థికి కేంద్ర ప్రభుత్వ పురస్కారం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** యువ ఆవిష్కర్తలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో తమ కళాశాల విద్యార్థికి ప్రతిష్టాత్మక అవార్డుతో పాటు రూ. 20వేల నగదు పురస్కారం అందుకోవడం గర్వకారణమని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల భారత ప్రభుత్వ గణాంక శాఖ, మై గవర్నమెంట్ సంయుక్తంగా నిర్వహించిన "ఇన్నోవేట్ విత్ గోల్ స్టేట్" డేటా విజువలైజేషన్ హ్యాకతాన్" ఆన్ లైన్ పోటీలలో దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన వివిధ కళాశాలల, యూనివర్సిటీల నుండి వేల సంఖ్యలో ఎంట్రీలు రాగా అందులో నుండి 2,650 సరైన ప్రాజెక్టులుగా ఎంపిక చేయగా, అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన టాప్ 30 ప్రాజెక్టులకు విజేతలుగా నిర్ణయించారు. ఇందులో ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో డేటా సైన్స్ విభాగంలో తృతీయ సంవత్సరం చదువుతున్న పి. జయంత్ విద్యార్థి అందించిన ప్రాజెక్టు నాలుగవ స్థానంలో విజేతగా నిలిచి కేంద్ర ప్రభుత్వం నుండి అవార్డుతో పాటు రూ. 20 వేల నగదును అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం బహుమతి అందుకున్న పి జయంత్ ను కళాశాల సిబ్బంది అభినందించారు. నూతన ఆవిష్కరణల్లో వివిధ దేశాల మధ్య నెలకొన్న పోటీ తత్వంలో, భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు, కేంద్ర ప్రభుత్వం యువ ఆవిష్కర్తల ప్రతిభను వెలికితీసి వారిని ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న ఇటువంటి జాతీయస్థాయి పోటీల్లో తమ కళాశాలకు అరుదైన గౌరవం దక్కటం ఆనందదాయకమని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న యుగంలో డేటా సైన్స్ కు ఉన్న ప్రాధాన్యత మరింత పెరుగుతున్నదని, ఇటువంటి సందర్భంలో తమ కళాశాల విద్యార్థి సమాజ శ్రేయస్సుకు దోహదపడే గణాంకాలను విశ్లేషించి రూపొందించిన "ఎంప్లాయిమెంట్ ఎకనామిక్ డిస్పారిటీస్ ఎండ్ ఎం పి సి ఈ ఇన్ ఇండియా " అనే ప్రాజెక్టుకు జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అవార్డు లభించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. విద్యార్థి ని అభినందించిన వారిలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాసరావు, కళాశాల డేటా సైన్స్ విభాగాధిపతి ఎం.వి.పి చంద్రశేఖర రావు ఉన్నారు.



# చివరి భూములకు సాగునీరు ఇవ్వాలి

**– జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నాగార్జున సాగర్ జవహర్ కాలువ పరిధిలో జిల్లా సాగునీటు సలహా మండలి సమావేశం కలెక్టర్ సమక్షంలో మరియు నీటి పారుదల శాఖ పర్యవేక్షక ఇంజినీర్ పి. కృష్ణమోహన్ అధ్యక్షతన నరసరావుపేట కలెక్టర్ వారి కార్యాలయము నందు శనివారం జరిగినది. ఈ సభకు నరసరావుపేట శాసన సభ్యులు చదలవాడ అరవిందబాబు , గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు , వినుకొండ శాసన సభ్యులు జి.వి. ఆంజనేయులు , శాసన మండలి సభ్యులు వేసురత్నం , (ప్రాజెక్ట్ కమీటీ) ఛైర్మన్ పి. కాంతారావు, వైస్ ఛైర్మన్ చక్రపాడి , జిల్లా వ్యవసాయ, ఉద్యానవన అధికారులు జిడిసిసి బ్యాంకు మేనేజర్ మక్కెన మల్లిఖార్జున రావు , వీణపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ నాగార్జున సాగర్ రిజర్వాయర్లోని నీటిని తగు కార్యాచరణ ప్రణాళికలతో నీరు వృథా చేయకుండా పంటల సాగుకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు ఆదాయ మార్గాలు పెంచుకునే దిశగా రకరకాల పంటలు సాగు చేయాలని, తద్వారా నీటి వినియోగం తగ్గుతుందని తెలియజేసారు. నీటి రైతు సంఘాల అధ్యక్షులు, రైతులు మరియు ప్రభుత్వ అధికారులు సమన్వయముతో, తగు ప్రణాళికలలోని చివరాఖరి భూముల వరకు నీటి సరఫరా చేయాలని కోరారు.

# ఎన్సిసి కాడేట్స్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకం నిషేధం పై భారీ ర్యాలీ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**
23వ ఆంధ్ర బెటాలియన్ పర్యవేక్షణ లో జరిగిన ఈ ర్యాలీలో సుమారు 100మంది ఎన్‌సిసి కాడెట్స్ స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి కోట సెంటర్ వరకు పెద్ద ఎత్తున నినాదాలతో పాల్గొని ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే ప్రభావాలు, పర్యావరణానికి కలిగే నష్టాలు, మరియు దీని పరిష్కార మార్గాలపై ప్రజలకు సమాచారం అందజేశారని తెలిపారు. కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు మట్లాడుతూ ఈ భారీ ర్యాలీ ద్వారా పౌరుల్లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే అవసరాన్ని తెలియజేశారని కొనియాడారు పలుకుబడి కలిగిన నినాదాలతో, పటాకాలు, బ్యానర్లతో కూడిన ఈ ర్యాలీ స్థానిక ప్రజల దృష్టిని ఆకర్షించింది. అనంతరం కోట సెంటర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మానవహారం గ ఏర్పాడి పెద్ద ఎత్తున స్లొగన్స్ తో పజలకు, చిరు వ్యాపారులకు అవగాహనా కల్పించే ప్రయత్నం చేయటం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా స్వాగతించారు. కళాశాల ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ మేడికొండ రాజేష్ బాబు మట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు, ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. కార్యక్రమంలొ భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలతో సే నోటు ప్లాస్టిక్ అనే భూత ఆకారం విశేషంగా ఆకట్టుకుంది.



# ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దండి





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సంయుక్తంగా పిలుపునిచ్చారు శనివారం నరసరావుపేటలోని మున్సిపాలిటీ కార్యాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన" పై నిర్వహించిన ర్యాలీని కలెక్టర్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు ప్లాస్టిక్‌ను నిర్మూలించడం ఎంతో ముఖ్యం అన్నారు. ప్రధానంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడడం ఆపి జూట్ బ్యాగులను వినియోగించాలన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదరవాడ అరవింద బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ షాపింగ్ కు వెళ్ళినప్పుడు ప్లాస్టిక్ కవర్ల బదులు జూట్ బ్యాగ్ లను వాడాలన్నారు. తోపుడు బండ్ల వ్యాపారులు మొదలు పెద్ద పెద్ద షాపులు, సూపర్ మార్కెట్లు.. మొదలైన వ్యాపారులు ప్లాస్టిక్ కు బదులు జూట్ బ్యాగులు, క్లోత్ బ్యాగులను వినియోగదారులకు ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన – జూట్ బ్యాగులు, స్టీల్ వాటర్ బాటిల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రజల భాగస్వామ్యం అవసరం అన్నారు. అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ప్లాస్టిక్ నిర్మూలన – జూట్ బ్యాగుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన ప్రత్యామ్నాయాల వినియోగం" పై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తానని విద్యార్థులు, ప్రజలతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛతా కార్మికులకు సన్మానం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతకై అమూల్యమైన సేవలను అందిస్తున్న స్వచ్ఛతా కార్మికులును జిల్లా కలెక్టర్ సన్మానించారు స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన ప్రత్యామ్నాయాల వినియోగం" పై అవగాహన కల్పించే దిశగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఆర్డీవో ,మున్సిపల్ కమిషనర్ విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల పట్టాలకై కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

నగరంలోని ఎస్టీ కాలనీలో ఎన్నో సంవత్సరాలగా కొండ ప్రాంతంలో ఇళ్లు వేసుకుని నివాసం ఉంటున్న పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి మంగళగిరి –తాడేపల్లి నగరపాల సంస్థ కార్యాలయాన్ని ముట్టడించారు. 150 మంది ఇళ్లు వేసుకొని నివాసం ఉంటున్నారని వారందరికీ ఇళ్ల పట్టాలు రాయకుండా కేవలం 40 మంది మాత్రమే రాయడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వి వి జవహర్లాల్, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఇళ్లు వేసుకుని నివాసముంటున్న వారికి పట్టాలు రాయకుండా టీడీపీ నాయకులు వివక్షత చూపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన ఎస్టీ పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు రాయకుండా ఇలా చేయడం ఏమిటని ప్రశ్నించారు. అనేక సంవత్సరాలు దేవాదాయ శాఖ, ఫారెస్ట్ అధికారులు బెదిరించినప్పటికీ సీపీఎం ఆందోళన ఫలితంగా అక్కడ నివాసం ఉంటున్నారని అన్నారు. డి ఫారెస్ట్ చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు పట్టాలు ఇచ్చేంతవరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం కార్పొరేషన్ కమిషనర్ ఎస్ అలీం బాషకు వినతి పత్రం అందజేశారు. పేదలు ఇళ్ల పట్టాల కోసం అర్జీలు పెట్టుకుంటే విచారించి ఇస్తామని చెప్పారు. దీంతో ఆందోళన కార్యక్రమాన్ని విరమించారు.



# మంత్రి నారా లోకేష్‌ను కలిసిన తోట చంద్రయ్య కుమారుడు

## – సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు

**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, గుండ్లపాడు గ్రామానికి చెందిన దివంగత టిడిపి నేత తోట చంద్రయ్య కుమారుడు తోట వీరాంజనేయులు, శనివారం గుంటూరులోని బండ్లమూడి గార్డెన్స్‌లో రాష్ట్ర ఐటి, పంచాయతీరాజ్ శాఖా మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ తోట వీరాంజనేయులు కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. తండ్రి తోట చంద్రయ్య పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, చంద్రయ్య కుటుంబానికి తగిన గుర్తింపు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తోట వీరాంజనేయులుకు కేటాయించిన ఉద్యోగం విషయమై వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి అండగా నిలిచి., ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు మంత్రి నారా లోకేష్ కు, అదేవిధంగా తమ కుటుంబానికి అండగా నిలబడిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి తోట వీరాంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే క్రమంలో తాను ఎల్లప్పుడూ ప్రజలకోసం పనిచేస్తానని ఆశయభరితంగా పేర్కొన్నారు. ఈ భేటీ అనంతరం పలువురు నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.



# జ్ఞానశక్తి యోగకు మార్గం





**మంగళగిరి,మేజర్ న్యూస్ :** నగరంలోని శ్రీ మార్కండేయ పద్మశాలి కళ్యాణ మండపంలో స్థానిక మాస్టర్ సీ.వీ.వీ యోగ ప్రభా సెంటర్ ఆధ్వర్యంలో శనివారం గురులదేవులు శ్రీ కొత్త రామకోటయ్య తాతగారి ఆశీస్సులతో రెండు రోజులపాటు జరిగే మెర్రీ లైఫ్ డే గురు పూజ మహోత్సవం, బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకర్ శాస్త్రి 136వ జయంతి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని మాస్టర్ సీ.వీ.వీ యోగ గురువులు, ప్రతినిధులు హాజరై ప్రవచనాలు అందజేశారు. విజయవాడ మాస్టర్ సీ.వీ.వీ యోగ ప్రభాస్ సెంటర్ గురువులు పోతురాజు యోగానందం ప్రవచనం అందించారు. పరమ పవిత్రమైనది మానవ జన్మ అన్నారు. భగవంతుడు కూడా ఏదైనా సత్యకార్యం చేయాలనుకుంటే మానవ రూపంలోనే రాముడు, కృష్ణుడి రూపంలో దిగి వచ్చారని, అంత గొప్పది మానవ జన్మ అన్నారు. మానవ జన్మ అనేది సృష్టి రహస్యాలను ఛేదించుకోవడా నికి, సృష్టిలో ఉన్న నీ శక్తిని దర్శించుకోవడానికి, దర్శించిన ఆ శక్తిని పొందటానికి, పొం దిన శక్తిని పంచడానికి మానవ జన్మ ఇవ్వబడిందన్నారు. మానవ జన్మ సార్థకత రావాలంటే ఏదో ఒక మంచి కార్యం చేసి తీరాలన్నారు. మానవుడు అల్లకల్లోలమైన జీవన విధానంలో కొట్టుమిట్టాడుతూ, ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో ఉండి, మానవ జన్మ పవిత్రత తెలియడం లేదన్నారు. యోగ మార్గం, లక్ష్యంను మాస్టర్ సీ.వీ.వీ స్పష్టంగా తెలు సుకోవాలని చెప్పారన్నారు. జ్ఞాన శక్తి పొందిన వారు యోగ మార్గంలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల మాస్టర్ సీ.వీ.వీ యోగ క్షేత్రాల ప్రతినిధులు శ్యామల, ఏ సీతారాం, శివానందం, కే సాంబశివరావు, కొంగతి సుబ్బారావు, టి విష్ణుమూర్తి, స్థానిక యోగ ప్రభా సెంటర్ ప్రతినిధులు దామర్ల హనుమంతరావు, పణిదపు రమేష్, దామర్ల వీర ప్రసాద్, కంచర్ల చలపతిరావు, కుంభకోణం రామమూర్తి, ఆకురాతి వాసుదేవ మహే శ్వరరావు, సంగమేశ్వరరావు, హరిబాబు పాల్గొన్నారు.

# తెనాలిని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలి - మంత్రి మనోహర్

**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి పురపాలక సంఘాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానాన్ని నిలిపాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలపై ఉందని ఆ దిశగా అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. తెనాలి పురపాలక సంఘ పరిధిలో పనిచేసే పారిశుద్ధ్య విభాగ ఉద్యోగులు, కార్మికులతో శనివారం సాయంత్రం కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెనాలి పురపాలక సంఘంలో పారిశుద్ధ్య నిర్వహణ చాలా దారుణంగా ఉందని, వచ్చే ఏడాదిలోపు మార్పు తీసుకోరావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అందరూ సమిష్టిగా పనిచేస్తే మంచి ఫలితాలు లభిస్తాయని సూచించారు. గతంలో తడి,పొడి చెత్త సేకరణలో జాతీయస్థాయిలో తెనాలి అనేక అవార్డులు అందుకుందని గుర్తు చేశారు. ఆ పరిస్థితిని తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నూరుశాతం చెత్త సేకరణ జరిగే విధంగా చూడటంతో పాటు మురుగు కాల్వల్లోపూర్తి స్థాయిలో షీల్ట్‌ను తొలగించాలని సూచించారు. అందుకు ప్రాణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. కొబ్బరి బొండాల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. తెనాలి పట్టణంలో ఉన్న 307మంది కార్మికులకు రూ. 5లక్షలు విలువ చేసే ప్రమాద భీమాను తన సొంత నిధులతో అక్టోబర్ 1 నాటికి ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వాన్నంగా ఉందని ఆవేదన వ్యక్తం



చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వార్డుల్లో పర్యటిస్తున్న సమయంలో వాటిపై శ్రద్ధ చూపుతున్నారని, తరువాత వాటిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ పరిస్థితిలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు,సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు, నగరదీపికల అభిప్రాయాలను సేకరించారు. నగరదీపికలకు నూతన యూనిఫాంను పంపిణీ చేశారు. సమావేశానికి ఇన్‌ఛార్జి కమిషనర్ వీఎం. లక్ష్మీపతిరావు అధ్యక్షత వహించగా, ఎంఈ శ్రీకాంత్, ఆరోగ్యాధికారి డాక్టర్ యేసుబాబు, ఎసీపీ శివన్నారాయణ, పలు విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఇంజనీరింగ్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు అన్నారు. ఇంజనీరింగ్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న సమ్మె శనివారం నాటికి ఏడో రోజు చేరింది. పారిశుధ్య కార్మికులు, ఇతర కార్మికులు చేస్తున్న సమ్మె మూడో రోజు చేరింది. మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. సమ్మె శిబిరం వద్ద ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తూ వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులు అనేక సంవత్సరాలుగా సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. వారి సమస్యలను పరిష్కరించడానికి కొంత ప్రభుత్వం దిగి వచ్చి, ఈ మేరకు రాత్రి మంత్రి నారాయణ మాట్లాడటం జరిగిందని అన్నారు. అయితే ఎంత పెంచుతారు అనేది చెప్పలేదని తెలియజేశారు. ఏదేమైనా కార్మికులతో మాట్లాడి నిర్ణయం చెబుతామని మంత్రికి చెప్పినట్లుగా ఉమామహేశ్వరరావు తెలిపారు. సంవత్సరాలుగా మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఇతర కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. పెండింగ్లో సంవత్సరాల తరబడి ఉన్నాయని తెలిపారు. సంవత్సరం కాలంగా అధికారుల దృష్టికి, మున్సిపల్ శాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ పరిష్కారం చేయడం లేదని అన్నారు. ఈనెల 21వ తేదీన ఇంజనీరింగ్ కార్మికులకు జీవో వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఆ జీవోతోపాటు అన్ని రకాల కార్మికుల సమస్యలు పరిష్కారాన్ని కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బదిలీ కార్మికులు, పారిశుధ్య కార్మికులు, ఎం బుక్ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. 12వ పిఆర్సి వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఆప్కాస్ ను రద్దు చేస్తే కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు కొంతమంది,



టిడిపి నాయకులు కార్మికులను బెదిరిస్తున్నారని విమర్శించారు. బెదిరింపులకు బెదిరిపోయే యూనియన్ కాదని అన్నారు. సిఐటియు జిల్లా నాయకులు ఎం రవి మాట్లాడుతూ జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మె ప్రారంభించి ఏడు రోజులు అవుతున్నప్పటికీ పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. వర్షాలు పడుతున్నాయని, ప్రజలు అనారోగ్యాన్ని గురి అయ్యే అవకాశం ఉందని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, సిఐటియు నాయకులు వివి జవహర్లాల్, సిఐటియు సీనియర్ నాయకులు జె వి రాఘవులు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈమని అప్పారావు, సిఐటియు మంగళగిరి రూరల్ నాయకులు యు దుర్గారావు సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేసి సంఘీభావం తెలియజేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు కే శ్రీనివాసరావు, ఎం శ్రీనివాసరావు, వి శ్రీనివాసరావు, కె. వెంకటేశ్వరమ్మ, వై శివ నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

# ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోరుకుంటుంది ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని సందర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ.పి. మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ నరసరావుపేటఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సమ్మెలో కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిఓ 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు పెంచాలి. గత సమ్మె కాలంలో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలి. తల్లికి వందనం సహా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ మరియు గ్రాట్యూటీని అమలు చేయాలి వంటి డిమాండ్లను కార్మికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు కార్మికుల సమస్యల పట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ, వారి డిమాండ్లను సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఎమ్మెల్యే చొరవను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఏ.పి. మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**తెనాలి, మేజర్ న్యూస్ :** ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం నాలుగో రోజుకు చేరింది. ఇంజనీరింగ్ కార్మికులు వనవిభాగంలో పనిచేసే కార్మికులు పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు. ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ప్రమాద బీమా వర్తింపచేయాలనీ ,కార్మికులు సిఐటియు నాయకులు హుస్సేన్ వలి, బాబు ప్రసాద్ తదితరులతో కలిసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటి నాయకులు బాబు ప్రసాద్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులు ఎన్నో ఏళ్లుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కార్మిక సమస్యలను పెడచెవిన పెడుతుందని విమర్శించారు. ప్రభుత్వం కార్మికులకు సంక్షేమ పథకాలు అన్ని వర్తించే విధంగా జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా సమ్మె జరుగుతున్న ప్రభుత్వం స్పందించడం కుండా నిమ్మకునీరెత్తకుండా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ యూనియన్ నాయకులు, సురేష్, దిలీప్ కుమార్ ,చక్రి గోపికృష్ణ ,ప్రశాంత్ ప్రదీప్ , సునీల్,సతీష్ , శ్రీధర్, ఎం. కృష్ణ ,కరిముల్లా, ఈశ్వరరావు ,కిరణ్ కుమార్,ఉపేంద్ర పాల్గొన్నారు.




# సమాజాన్ని వినాశనం నుండి చైతన్యం వైపు మేల్కొలపండి



**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ :** ప్రపంచ దేశాలన్నీ అభివృద్ధిలో పోటీపడుతుంటే ఒక్క భారతదేశం మాత్రమే ఓవైపు మూఢనమ్మకాలు, కొందరి అవగాహన రాహిత్యం తో రోజు రోజుకి సమస్యల వలయంలోకి నెట్టి వేస్తున్నారని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు మాదాసు భానుప్రసాద్ తెలిపారు. శనివారం ఈ మేరకు పలు విషయాలతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలలో అత్యవసర సర్వీసులకు వేరుగా, పాదాచారులకు వేరుగా, వాహన చోదకులకు ప్రత్యేకంగా రహదారులను నిర్మించుకుంటున్నారని, . మన దేశంలో ఉన్న పరిమితమైన రోడ్లను అనాలోచితంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలని, రాజకీయ కార్యక్రమాలని వ్యక్తిగత వేడుకలని ఏదో ఒక పేరు చెప్పి నిబంధనలను తరంగాలలో తొక్కి రోడ్లను బ్లాక్ చేయడం హరిపాటిగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. డిజె సౌండ్ సిస్టం తో వేడుకలు నిర్వహించే కార్యక్రమాలలోనే నిర్వాహకులలోనే అక్కడక్కడ గుండెపోటుతో చనిపోతున్నారు. డిజె సౌండ్ సిస్టం ను నియంత్రించాలని కోరారు.

# మంత్రి నారా లోకేష్ చొరవతో రహదారులకు మహర్దశ

**– మంగళగిరి –తెనాలి–నారా కోడూరు నాలుగు వరుసల రహదారి పనులు త్వరలోనే ప్రారంభం**
**– ఇప్పటికే పలు రోడ్ల నిర్మాణం పనుల పూర్తి**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని రహదారులకు మహర్దశ పట్టింది. గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ హయాంలో ఆనాటి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి నియోజకవర్గంలో పలు రహదారుల నిర్మాణానికి తన వంతు కృషి చేసినా....కాలక్రమేణా గుంతలమయంగా మారిన పలు రహదారులతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గత ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గుంతలమయంగా మారిన పలు రహదారుల అభివృద్ధికి సుమారు రూ. 800 కోట్ల నిధులను కేటాయించింది. అందులో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలో పలు రహదారుల అభివృద్ధికి సైతం కూటమి ప్రభుత్వం నిధులను కేటాయించింది. మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని రహదారులకు మహర్దశ పట్టడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తోన్నారు. ఇప్పటికే మంగళగిరి –తెనాలి రోడ్, రేవేంద్రపాడు –శృంగారపురం రోడ్, కంఠం రాజు కొండూరు–చిలువూరు రోడ్లతో పాటు దుగ్గిరాల మండలంలోని ఆయా గ్రామాల్లో పెద్ద ఎత్తున డొంక రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. కుంచనపల్లి నుంచి వయా వడ్డేశ్వరం కెఎల్ యూనివర్సిటీ మీదుగా రేవేంద్రపాడు సెంటర్ వరకు రోడ్డు నిర్మాణ పనులు చకచకా జరుగుతోన్నాయి.

**మంగళగిరి –తెనాలి–నారా కోడూరు నాలుగు వరుసల రహదారి పనులు త్వరలోనే ప్రారంభం...**





మంగళగిరి– తెనాలి– నారాకోడూరు మధ్య 40.05 కి.మీ రహదారులను నాలుగు వరుసలకు విస్తరణ కోసం సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) ను సంబంధిత శాఖల అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు. ఇందుకోసం కూటమి ప్రభుత్వం రూ. 1.12 కోట్ల నిధులను కేటాయించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, మంగళగిరి నియోజకవర్గం నుంచి నారా లోకేష్ అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించడంతో ఈ ప్రాంత రూపురేఖలు శరవేగంగా మారుతున్నాయి. ఏడాది కాలంలోనే ఆయా గ్రామాల మధ్య తారు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు పలు రోడ్ల నిర్మాణాలను సైతం ఇప్పటికే పూర్తి చేయడంతో నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కోర్టు భవనాల నిర్మాణానికి స్థలం కేటాయింపులో ప్రత్తిపాటి ప్రత్యేక శ్రద్ధ చూపారు:బార్ అసోసియేషన్



**చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ :** కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న స్థల సేకరణ సమస్యను మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పరిష్కరించారని, కోర్టు భవనం నిర్మాణానికి అనువైన స్థలం ఎంపిక చేయించారని స్థానిక బార్ అసోసియేషన్ కార్యవర్గం తెలిపింది. శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటిని ఆయన నివాసంలో కలిసిన అసోసియేషన్ సభ్యులు.. ఆయన్ని సన్మానించి, తమ కృతజ్ఞతలు తెలియచేశారు. స్థానిక కోర్టు భవనం నిర్మాణానికి సరైన స్థలంకావాలని తాము కోరిన వెంటనే ప్రత్తిపాటి స్పందించారని, వెంటనే అధికారులకు ఆదేశాలిచ్చారని సభ్యులు తెలిపారు. ఒకానొక సందర్భంలో ఆయనే స్వయంగా అధికారులతో కలిసి కొన్ని స్థలాలు పరిశీలించి, తమను కూడా చూడాలని చెప్పారన్నారు. ఎట్టకేలకు నరసరావుపేట రోడ్డులోని గంగమ్మ తల్లి దేవస్థానం పక్కన, సర్వేనెంబర్ 186లో గల 41 సెంట్ల ప్రభుత్వభూమిని కోర్టు భవనాల సముదాయ నిర్మాణానికి కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తంచేశారు. ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలియచేసినవారిలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, కార్యదర్శులు, సభ్యులు ఉన్నారు.

# యార్డ్ ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రధాన కార్యాలయం ఆవరణలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా మార్కెట్ యార్డ్ పరిసర ప్రాంతాలు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా యార్డు చైర్మన్ కోమటినేని శోభారాణి శ్రీనివాసరావు, డైరెక్టర్లు, ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ. వెంకటేశ్వర రెడ్డి యార్డు సిబ్బంది పాల్గొన్నారు.





# ప్లాస్టిక్ వాడకంపై విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమం





**వినుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర–స్వచ్ఛఆంధ్ర "కార్యక్రమాన్ని జనవరి2025 నుండి ప్రతినెల మూడవ శనివారంనిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ప్రభుత్వ చీఫ్ విప్ మరియు వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దస్తగిరి సూచనలతో మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో జులై నెల 3వ శనివారం అంశమైనటువంటి "ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలికి పర్యావరణాన్ని కాపాడుదాం అనే అంశంతో శనివారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కౌన్సిలర్ షకీలా దస్తగిరి మాట్లాడుతూ 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ కవర్లు, కప్పులు ఇతర ప్లాస్టిక్ వస్తువుల వాడకం మన ఆరోగ్యానికి, పర్యావరణానికి ఎంతో ప్రమాదకరమని, దీనివల్ల మనకు ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని, అలాగే వేడి ఆహార పదార్థాలకు ప్లాస్టిక్ కవర్లు వాడడం వలన ముఖ్యంగా స్త్రీలలో రొమ్ముక్యాన్సర్ గర్భస్రావం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని తెలియజేశారు. అదే విధంగా ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల భూమి,జలము,వాయు కాలుష్యం ఏర్పడి భవిష్యత్ తరాలకు అనేక సమస్యలు తలెత్తుతాయని విద్యార్థులు అవగాహన కల్పించారు. తదుపరి పాఠశాల నుండి లాయర్ స్ట్రీట్, పల్నాడు రోడ్డు మీదుగా తిరిగి పాఠశాల వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ప్లాస్టిక్ నిర్మూలన గురించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్, మున్సిపాలిటీ సిబ్బంది, మెప్మా సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు , విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం



**చేబ్రోలు, మేజర్ న్యూస్:** ప్లాస్టిక్ వాడకం (కాలుష్యం) మండల కార్యాలతోనే ప్రారంభం. ప్లాస్టిక్ వాడకం (కాలుష్యం) మండల కార్యాలతోనే ప్రారంభం. చేబ్రోలు శనివారం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా 13 గ్రామపంచాయతీలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను వివరిస్తూ, గ్రామాల్లో ర్యాలీలు మానవహారాలు నిర్వహించారు. మండల కేంద్రమైన చేబ్రోలులో పాల్గొన్న తహసీల్దార్ కె శ్రీనివాస శర్మ , ఎంపీడీవో టి ఊహారాణి , డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొని ఒకసారి వాడి పడేసి ప్లాస్టిక్ వలన కలిగే పర్యావరణ కాలుష్యం వలన జరిగే అనారోగ్యాలు ఆర్థిక నష్టాల గురించి అవగాహన కల్పించారు. తొలుత తమ మండల కార్యాలయాల నుండి ప్లాస్టిక్ వినియోగం, కాలుష్యాన్ని ముగింపు చేశామని, ఆఫీసుల్లో ప్లాస్టిక్ బదులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు మరింత అవగాహనతో మాత్రమే ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొందించగలరని అన్నారు. పాల్గొన్న అందరితో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు జ్యూట్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కె శ్రీనివాసరావు, డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు, మండల కోఆర్డినేటర్స్ స్వచ్ఛభారత్ మిషన్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ శ్రామికులు డ్వాక్రా మహిళలు అంగన్వాడి వర్కర్లు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివి ప్యాడ్స్ గోడౌన్ తనిఖీ



**గుంటూరు, మేజర్ న్యూస్:** నెల వారి తనిఖీ లో భాగంగా శనివారం ఫిరంగిపురం మండలం రేపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో భద్ర పరచబడిన వివి ప్యాడ్స్ గోడౌన్ ను రెవిన్యూ డివిజినల్ అధికారి, గుంటూరు కె. శ్రీనివాస రావు గతనిఖీ చేసారు. వివి ప్యాడ్స్ ల భద్రత విషయంలో అవసర మైన అన్ని భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. తహసిల్దార్ , ఫిరంగిపురం,. జె. ప్రసాద రావు ఆర్ అండ్ బి నుండి ఏ ఇ అరుణ కుమారి , అగ్నిమాపక శాఖ నుంచి కె. శ్రీనివాస రావు, విద్యుత్ శాఖ నుంచి , లైన్ ఇన్స్పెక్టర్ ఫిరంగిపురం, బి. ఆనంద్ కుమార్, ఏ ఇ ఎలక్ట్రికల్ యం. లీల కుమార్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి చేతుల మీదుగా పొన్నూరు అభివృద్ధి





## రూ. 2.88 కోట్లతో రహదారుల నిర్మాణాలకు శంకుస్థాపన

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఇవి కేవలం రహదారులు కాదు. గ్రామ అభివృద్ధికి, రైతుల రవాణాకు, విద్యార్థుల భద్రతకు బలమైన మౌలిక వేదిక. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే గ్రామాల రహదారి అభివృద్ధికి శంకుస్థాపనలు చేపట్టింది." అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.

**గ్రామాల కనెక్టివిటీకి శక్తివంతమైన మార్గాల రూపకల్పనకు పునాది**

ప్రధాన రహదారి పనులకు నిధులు మంజూరు చేశామని చెప్పారు. ఉప్పలపాడు - నంబూరు - గోళ్లమూడి - కాజా రహదారికు రూ.1.90 కోట్లు (నాబార్డు) నిధులతో, అలాగే డీబీ పాలెం - తంగెళ్లమూడి - అనుమర్లపూడి రహదారికి రూ.98 లక్షలతో నిర్మాణం కానున్న రహదారులకు కేంద్ర మంత్రి పెమ్మసాని పొన్నూరు, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర గారితో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి డా. పెమ్మసాని మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిపోయిన పనులను సమీక్షించి, తక్షణమే రివైజ్డ్ ఎస్టిమేట్లు సిద్ధం చేయడం జరిగింది. టెండర్ల ప్రక్రియను వేగంగా పూర్తిచేయడం మన ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంలి రాష్ట్ర వాటా లేకుండానే కేంద్రాన్ని ఒప్పించి పూర్తి నిధులు తీసుకురాగలిగాం.

రహదారులు పూర్తయితే వందలాది మంది గ్రామస్తులకు, రైతులకు, విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుంది. పొన్నూరు ఎమ్మెల్యేఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర మాట్లాడుతూ సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న గ్రామ రహదారుల కల నెరవేరింది. ఎంపీగా బాధ్యత చేపట్టిన వెంటనే పెమ్మసాని చొరవ ఈ రహదారులకు నిధులు కేటాయింపజేయడంలో స్పష్టంగా కనిపిస్తోంది. రైతులు, మహిళలు, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచిన ప్రణాళికా పరంగా దృష్టి సారించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవంలో కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర, పొన్నూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ వడ్రణం మార్కండేయులు బాబు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో యువకుడి హల్ చల్

- ఆటోతో ప్రభుత్వ ఉద్యోగి కారును ఢీకొట్టిన యువకుడు
- ప్రభుత్వ ఉద్యోగిపైనే దాడి
- అడ్డుకోబోయిన వ్యక్తులపై ముష్టిఘాతాలు
- పోలీసులపై దాడికి పాల్పడ్డ యువకుడు
- పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలింపు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మద్యం మత్తులో ఉన్న ఓ యువకుడు నడిరోడ్డుపై హల్ చల్ చేశాడు. ఆటోతో ఓ ప్రభుత్వ ఉద్యోగి కారును ఢీకొట్టడమే కాకుండా అతనిపై దాడికి పాల్పడ్డాడు. అంతటితో ఆగకుండా అడ్డుకోబోయిన పలువురిపై ముష్టిఘాతాలు కురిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకునే క్రమంలో ఏకంగా ఓ కానిస్టేబుల్ పై సైతం దాడికి పాల్పడ్డాడు. దీంతో సంఘటనా ప్రాంతంలోని పలువురు ప్రజలు సైతం భయాందోళనలకు గురి అయ్యారు. సేకరించిన వివరాల మేరకు.... గురువారం సాయంత్రం నగరంలోని సీతారామ కోవెల ప్రాంతానికి చెందిన ఇద్దరు యువకులు ఆటోలో బయలుదేరి ఆటోనగర్ కు వెళుతున్నారు. అదే సమయంలో ఆటోనగర్ లోని డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ డేటా ఎనలిస్ట్ శ్రీనివాసరావు తన కారులో ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో ఆల్ఫా హొటల్ ఎదుట రహదారిపై యువకుడు మద్యం మత్తులో శ్రీనివాసరావు కారును తన ఆటోతో ఢీకొట్టడమే కాకుండా అతనిపై దాడికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు కొందరు అడ్డుకునే ప్రయత్నం చేయగా మద్యం మత్తులో ఉన్న యువకుడు వారిపై సైతం ముష్టి ఘాతాలు కురిపించాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పట్టణ ఎస్ఐ రవీంద్ర నాయక్ తన సిబ్బందితో హుటాహుటీన సంఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగి శ్రీనివాసరావుపై దాడికి పాల్పడిన నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ వాహనం ఎక్కించే ప్రయత్నం చేశారు. దీంతో మద్యం మత్తులో ఉన్న యువకుడు కానిస్టేబుల్ పై సైతం దాడికి పాల్పడి చొక్కా జేబుపై ఉన్న బ్యాడ్జిని సైతం లాగిపడవేశాడు. దీంతో ఎస్ఐ రవీంద్ర నాయక్ నిందితుడిని పోలీస్ వాహనంలో ఎక్కించి స్టేషన్ కు తరలించారు. దాదాపూ గంటపాటు జరిగిన దాడి ఘటన ప్రత్యక్షంగా చూసిన ప్రజలు భయాందోళనకు గురి అయ్యారు. ఎట్టకేలకు నిందితుడిని పట్టణ ఎస్ఐ రవీంద్ర నాయక్ అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించడంతో ఊపిరిపీల్చుకున్నారు. నిందితుడిపై గతంలో పలు పోలీస్ కేసులు సైతం నమోదైనట్లు సమాచారం.



## ప్లాస్టిక్ నిషేధానికి కఠిన చర్యలు

### నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర వెల్లడి

**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్:** స్వచ్ఛ గుంటూరులో భాగంగా నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయం నిషేధానికి కఠిన చర్యలు తీసుకుంటామని నగర మేయర్ కోవెలమూడి రవీంధ్ర అన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్చాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని ఎన్టీఆర్ మునిసిపల్ స్టేడియం నుండి లాడ్జి సెంటర్ వరకు ర్యాలీ, మానవహారం, స్వచ్ఛ ప్రతిజ్ఞ, స్టేడియంలో క్లాత్ వెండింగ్ మెషిన్ ప్రారంభ కార్యక్రమాల్లో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) సుధేష్ణ సేన్, పశిమ్చ నియోజకవర్గ శాసనసభ్యులు గల్లా మాధవి, డిప్యూటీ మేయర్ షేక్ సజిలా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల విచ్చలవిడి వినియోగం వలన డ్రైన్లలో అడ్డుపడి మురుగుపారుదలకు ఆటంకం ఏర్పడి ప్రజారోగ్యానికి భంగం కల్గుతుందన్నారు. ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులను అందించే వెండింగ్ మెషిన్లను గాంధీ పార్క్, ఎన్టీఆర్ స్టేడియంల దగ్గర ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు కూడా స్వచ్ఛత, ప్లాస్టిక్ కవర్ల వినియోగం వలన కలిగే ప్రమాదాలపై అవగాహన చర్యలు



చేపడతామన్నారు. రానున్న రోజుల్లో సుందర గుంటూరుని ప్రజలు చూడబోతున్నారన్నారు. కమిషనర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో 23 సూపర్ స్వచ్ఛ లీగ్ సిటీస్ ల్లో గుంటూరు నగరం స్థానం దక్కించుకోవడం ద్వారా నగరంలో స్వచ్ఛత పై మరింత భాధ్యత పెరిగిందన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్చాంధ్ర కార్యక్రమంలో ఈ వారం ఇచ్చిన నినాదం ప్లాస్టిక్ వినియోగం నిషేదం అని, అందుకు తగిన విధంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలు చేస్తున్న కృషిని స్పూర్తిగా తీసుకొని నగరంలో కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నగర సుందరీకరణ, స్వచ్ఛత సాధన ద్వారా నగర ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తామని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో జాతీయ స్థాయి గుర్తింపు రావడంలో కృషి చేసిన వారికి ఈ నెల 21న వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏర్పాటు చేసే సభలో స్వచ్ఛ అఛీవర్స్ పేరుతొ పురస్కారాలు అందిస్తామని తెలిపారు. అలాగే నగరంలో వార్డ్ సచివాలయాల వారీగా నోడల్ అధికారుల ఆధ్వర్యంలో సచివాలయ కార్యదర్శులు ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టారన్నారు. డిఆర్ఎం మాట్లాడుతూ వికసిత్ భారత్, స్వచ్చాంద్ర సాధనలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిషేదం కీలకమన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం ప్రజారోగ్యానికి ప్రమాదమని, ప్లాస్టిక్ నిషేదానికి ముందు వాటికి ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులను అందించే వెండింగ్ మెషిన్లను జిఎంసి అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. శాసన సభ్యులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా, పర్యావరణ హిత వస్తువుల వినియోగానికి ప్రజలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో తొలుత ఎన్టీఆర్ స్టేడియంలో పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గల్లా మాధవి జిఎంసి ఏర్పాటు చేసిన రూ.20కే క్లాత్ బ్యాగ్ ఇచ్చే వెండింగ్ మెషిన్ ని, అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం లాడ్జి సెంటర్ లో మానవహారం చేపట్టి, స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసి, ప్రజలకు ఐటిసి, మానవత సంస్థలు సహకారంతో గుడ్డ సంచులను పంపిణీ చేశారు. జిఎంసి అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ఏడిఆర్ఎం రమేష్ కుమార్, సీనియర్ డిపిఓ షహబాజ్, జిల్లావైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ విజయలక్ష్మీ, డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.